www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 24 మే 2023

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

కూలి సగమే!

- రోజుకు 'ఉపాధి' రూ.120లే
- డిమాండ్ పీరియడ్‌లో గైర్హాజరైతే గల్లంతే
- సదుపాయాల నగదు రూ.87 ఎగనామం

జిల్లాలోని ఉపాధి కూలీలకు కునికిపాట్లు తప్పడం లేదు. కేంద్ర ంలోని బిజెపి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాల్ని చాప కింద నీరులా సాగిస్తూనే ఉంది. ఇందులోభాగంగా ఉపాధి హామీ కూలీలకు వసతుల కల్పన కింద ఇవ్వాల్సిన నగదు చెల్లింపులకు ఎగనామం పెట్టి ంది. ఇందులో టెంట్లు, తాగునీరు, మజ్జిగ, గడ్డపారలు, తట్టా బుట్ట, వేసవి అలవెన్స్, మేట్ల తొలగింపు తదితర సదుపాయాలకు ఇవ్వాల్సిన సుమారు రూ.60పైగా నిలిపేసింది. ఫలితంగా ఉపాధి కూలీ లు ఎండల నుంచి ఉపశమనం లభించకపోవడంతో నిర్దేశిత కొలత పరిమాణంలో పనుల్ని చేయడం లేదనే పేరుతో సగానికిపైగా తెగ్గో స్తుండడం ఆందోళన కలిగిస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలోని కమలాపురం నియోజకర్గం వల్లూరు మండల పరిధిలోని ఓబాయపల్లి, గోటూరు చెరువుల్లో ఉపాధి కూలీలకు వసతుల కల్పనలో ఉపాధి యంత్రాంగం విఫలమైంది. మండలంలోని 15 పంచాయతీల పరిధిలోని 51 ప్రదేశాల్లో ఉపాధి హామీ పనులు చేపట్టారు. 2,309 మంది హాజరయ్యారు. కేంద్రంలోని బిజెపి సర్కారు ఉపాధి పనుల్లో పారదర్శకత పేరుతో తెచ్చిన టిసిఎస్ నుంచి ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ కింద డిమాండ్ పొందిన ఉపాధి కూలీలు వారంలో నాలుగు రోజులు పనులకు హాజరై మిగిలిన మూడు రోజులు వెళ్లకపోతే వారం రోజులపాటు ఉపాధి కల్పించినట్లు జమ చేసుకుంటోంది. ఫలితంగా డిమాండ్ పొందిన కూలీలు మూడు రోజుల ఉపాధిని వదులుకోవాల్సిన దుస్థితి దాపు రించింది.

'కూలి'కి పాట్లు

ఉపాధి కూలి సగానికి పరిమితమైంది. ఉపాధి ప్రదేశాల్లో కూలీల సంరక్షణకు ఉద్దేశించిన సదుపాయాల కల్పనను తుంగలో తొక్కింది. ఫలితంగా కూలి రూ.120 మించి పడడం లేదు. దీనికి తోడు ఉపాధి కూలీల వసతుల కల్పనకు ఇవ్వాల్సిన రూ.87 అలవె న్సును ఉపసంహరించుకుంది. ఫలితంగా వల్లూరు మండలంలోనే ఒక్కరోజుకు సంబంధించి కూలి రూ.2.77 లక్షలు, అలవెన్స్ కింద రూ. రెండు లక్షలు మేర మొత్తం 4.77 లక్షలు నష్టపోతున్నట్లు తేలు తోంది. గతంలో ఉపాధి కూలీలు రూ.30 వేసవి అలవెన్స్, మేట్ అలవెన్స్ రూ.27, తాగునీటికి రూ.ఐదు, గడ్డపారకు రూ.15, తట్టా బుట్టకు రూ.ఐదు, మజ్జిగకు రూ.ఐదు చొప్పున చెల్లించడం తెలిసిందే. టిసిఎస్ సాఫ్ట్‌వేర్ నుంచి కేంద్రం ఎన్ఐసి సాఫ్ట్‌వేర్‌లోకి మారడంతో కత్తిరింపులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. వేసవి అలవెన్సును రూ.23 ఇస్తున్నట్లు చెబుతున్నప్పటికీ ఐదు గంటలపాటు పని చేస్తేనే ఇస్తామని మెలిక పెట్టడం విస్మ యాన్ని కలిగిస్తోంది. ఫలితంగా వేసవి అలవెన్స్ పొందే అవకాశం లేకుండా పోయిందనే వాదన వినిపిస్తోంది. తాగునీటికి, మజ్జిగకు, గడ్డపారకు, తట్టా బుట్టకు ఐదేసి రూపాయల చొప్పున ఇవ్వాల్సిన అల వెన్స్‌కు తుంగలో తొక్కింది.

కంప చెట్లే టెంట్లుగా...

ఉపాధి ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాట్లు చేయకపోవడంతో కూలీ లకు కంపచెట్లు ఉపశమన కేంద్రాలుగా మారడం ఆందోళన కలిగిస్తోంది. సుమారు 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న నేపథ్యంలో ఎండల నుంచి ఉపశమనం పొందడానికి కంపచెట్లు నీడనిస్తుండడం గమనార్హం. ఇటీవల గోటూరు చెరువులో పని చేసిన జంగిట లక్షుమ్మ అనే మహిళ ఉపాధి పని నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత మృతి చెందినట్లు తెలిసింది. 2014లో ఇచ్చిన టెంట్లు, కొరముట్లు మరమ్మతులకు గురవడం, మరమ్మతులకు ఒక్క రూపాయిని విడు దల చేయక పోవడం, వసతులను పర్యవేక్షించే మేట్లను తొల గించ డంతో వడదెబ్బల బారిన పడే అవకాశాలు ఉన్నాయనే వాదన విని పిస్తోంది.

పదేళ్లుగా పెరగని కూలి

2014 నుంచి ఉపాధి కూలి పెరుగుదలకు నోచుకోవడం లేదు. 2014లో ఉపాధి కూలి రూ.272 ఉండగా, పదేళ్ల అనంతరం రూ.272 ఉండడం గమనార్హం. వల్లూరు మండలంలో కనిష్టంగా రూ.120 నుంచి గరిష్టంగా రూ.180 వరకు పడుతుండడం విస్మ యాన్ని కలిగిస్తోంది. ఏటా 15 శాతం ధరలు పెరుగుతున్న నేప థ్యంలో ఉపాధి కూలి రూ.600 పెరగాల్సి ఉంది. వాస్తవంలో సగటు కూలిని పరిశీలిస్తే రూ.180 మించి పడడం లేదని తెలుస్తోంది.

వసతులు కల్పించండి

ఉపాధి పనుల దగ్గర వసతులు కల్పించాలి. ఉపాధి కూలిని పెంచుకునే అవకాశం ఉంటుంది. టెంట్లు, తాగు నీరు, మజ్జిగతోపాటు ప్రాణాధార ఔషధాలను అందుబాటులో ఉంచాలి.

- పెంచలమ్మ, వెంకటేశాపురం, వల్లూరు

ఉపాధి పనులే ఆధారం

ఉపాధి కూలి పనులే ఆధారంగా బతుకుతున్నాం. నిత్యావసరాల ధరల పెరుగుదలకు అనుగుణంగా ఉపాధి కూలిని పెంచాలి. పెరుగుతున్న ధరలతో బతుకడం కష్టంగా మారింది.

- వెంకటరమణ, ఓబాయపల్లి, వల్లూరు.

ఉపాధి హామీని బలోపేతం చేయాలి

ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి. కూలీలు మొద లుకుని పదెకరాలు భూములు కలిగిన రైతులు సైతం ఉపాధి కూలి పనులకు వెళ్తున్నారు. ఇటువంటి పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయడం ద్వారా కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉంది.

- వి.అన్వేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, కడప.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ గిరిష సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరే ట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్పందన అర్జీలు, రీ సర్వే, హౌసింగ్, గ్రామ వార్డు సచివా లయాల సమస్యలు, తదితర అంశాలపై సంబం ధిత అధికారులతోసమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇల్ల నిర్మాణాలు నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సొంత స్థలాలలో ఇళ్లు నిర్మిం చుకునే హౌసింగ్ లబ్ధిదారులకు వెంటనే పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని తహశీల్దార్లకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయరా దని వారికి సూచించారు. అధికారులు స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదు దారుల సమస్యలను అధికారులు క్షుణ్ణంగా పరిశీ లించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితులలో అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ, లోకి వెళ్లకుండా గడువులోగా అర్జీలను పరిష్కరిం చాలన్నారు. స్పందన అర్జీలకు సరైన విధంగా ఎండార్స్మెంట్ చేయాలని, అర్జిదారునికి కూడా అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ పంపాలన్నారు. రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా పకడ్బందీగా పూర్తి చేయాలని సర్వే పూర్తి అయిన గ్రామాలలో హద్దు రాళ్లను తప్పనిసరిగా పాతించాలని సర్వేయర్లకు సూచించారు. సర్వే పూర్తయిన ప్రతి గ్రామానికి హద్దురాళ్ల తప్పకుండా నాటించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ఏదైనా సమస్యతో అర్జీదా రులు సచివాలయానికి వచ్చినప్పుడు వారి సమస్య లను బాధ్యతాయుతంగా పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను ఎట్టి పరిస్థితులలో పెండింగ్లో ఉంచరాదన్నారు. జిల్లాలో 4జి మొబైల్ టవర్స్ ఏర్పాటుకు సంబంధించి స్థలాల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న 4జి టవర్స్ కు సంబంధించి కంబైన్డ్ సర్వే ఎంత పూర్తి చేశారు, ఎన్ని టవర్స్ ప్రతిపాదించారు, ఎన్ని సైట్లు స్వాధీనం చేశారు, ఇంకనూ మిగిలినవి ఎన్ని తదితర వివరాలను తహశీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. 4జి టవర్స్‌కు సంబంధించి వెంటనే స్థలాలు గుర్తించి ఇవ్వాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఎంపిడిఒలు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆయుష్మాన్ భారత్ ఇకెవైసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అసైన్మెంట్ కమిటీ రిజిస్టర్లు సంబంధిత అధికారులు పక్కాగా పకడ్బందీగా మెయింటైన్ చేయాలన్నారు. రిజిస్టర్‌లలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో తప్పకుండా సంతకాలు చేయించి రెండు రోజులు లోపల తమకు పంపాలన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులన్నీ గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్స్ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఎంపిడిఒలకు సూచించారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో అందిన సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, డిఎఒ ధనలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ప్రసన్నకుమార్, హౌసింగ్ పీడీ శివయ్య, ల్యాండ్ అండ్ సర్వే ఎడి జయరాజ్, పాల్గొన్నారు.

'కేతు'కు పలువురి నివాళులు

ప్రజాశక్తి - కడప అర్బన్

సాహితీ మకుటం, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కేతు విశ్వనాథరెడ్డి భౌతికకాయం ఒంగోలు నుంచి కడప సింగపూర్ టౌన్‌షిప్‌లోని కేతు స్వగృహానికి మంగళవారం మధ్యాహ్నం చేరుకుంది. అభిమానుల సందర్శనార్థం బుధవారం ఉదయం ఏడు గంటలకు వరకు పార్థివ దేహాన్ని అక్కడే ఉంచుతారు. అక్కడి నుంచి కేతు సొంత గ్రామమైన ఎర్రగుంట్ల మండలం, చిలంకూరు దగ్గరలోని రంగశాయిపురానికి ఉదయం 9 గంటలకు తీసుకువెళతారు. అక్కడే దహన సంస్కారాలు ఉంటాయని కుటుంబ సభ్యులు తెలిపారు. కేతుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు సాహితీ వేత్తలు, పలు పార్టీలకు చెందిన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కేతుకు నివాళులర్పించడానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ బుధవారం ఉదయం కడప సింగపూర్ టౌన్ షిప్‌లో ఉన్న కేతు విశ్వనాథరెడ్డి స్వగృహానికి చేరుకుంటారు. విశ్వనాథరెడ్డి పార్థివదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ నివాళి అర్పించారు. కేతు మృతి సాహితీ లోకానికి తీరని లోటని తెలిపారు. ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ కడప డివిజన్ అధ్యక్షులు అవదానం శ్రీనివాస్, కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు అక్బర్ బాష, సంయుక్త కార్యదర్శి కె.సి.ఎస్.రాజు, నాయకులు జయచంద్ర, మహేశ్వరరెడ్డి, పి.జిఎస్.యూనిట్ కార్యదర్శి సుబ్బారెడ్డి, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు వెంకటరామరాజు, రామాంజులరెడ్డి, నరసింహారెడ్డి నివాళులర్పించారు. ఎపి ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామమూరి నాయుడు ఆధ్వర్యంలో కేతు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గానుగపెంట హనుమంతరావు, వెల్లాల వెంకటేశ్వరచారి, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న వేంకటేశ్వరరెడ్డి

సర్వరుగ్మతలకు పుస్తకాలే ఔషధాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మోటార్ సైకిల్ మీద పర్యటిస్తూ కలెక్టర్లకు, సబ్-కలెక్టర్లకు వినతి పత్రాలందిస్తూ వస్తున్న రచయిత మంచి కంటి వేంకటేశ్వరరెడ్డి మంగళవారం మదనపల్లెను సందర్శించారు. మొదట ఆయన మదనపల్లె సాహితీ మిత్రులతో బాటు సబ్-కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీ ఓ మురళిని కలిసి, రాష్ట్రంలోని గ్రంథాలయాలను బలోపేతం చేయాలని తద్వారా పాఠకులను ఆకర్షించి సమాజంలో విజ్ఞానాభివ ృద్ధికి క ృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. తదుపరి ఆయన మదనపల్లి గొల్లపల్లి క్రాస్ లో ఉన్న జిల్లా గ్రంథాలయంలో మదనపల్లి సాహితీ మిత్రులను, పాఠకులను ఉద్దేశించి ప్రసంగించారు. సాహితీవేత్తలందరూ కూడా గ్రంథాలయాల అభివ ృద్ధికి సహకరించి శాస్త్రీయ రచనలు చేసి సమాజాభివ ృద్ధికి తమ వంతు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠకులను గ్రంథాలయాలకు రప్పించే బాధ్యత గ్రంథాలయ అధికారులతో పాటు రచయితలకు కూడా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమం చివరలో మదనపల్లి సాహితీ మిత్రులు ప్రజా చైతన్య స్రవంతి, అన్నమయ్య జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో మంచికంటి వారిని దుశ్శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షుడు గొల్లపూడి తిరుపతిరావు, జ్ఞానోదయ పాఠశాల అధినేత శ్రీ కామకోటి ప్రసాద్, ప్రముఖ కథా నవలా రచయిత టిఎస్ఎ.కృష్ణమూర్తి, అన్నమయ్య జిల్లా అరసం ప్రధాన కార్యదర్శి కవితశ్రీ, ప్రముఖ రచయిత వేంపల్లి సికిందర్, లైబ్రరీ కమిటీ సభ్యుడు లింగాల యుగంధర్, నాగభూషణం, లైబ్రేరియన్ వసంత తదితరులు పాల్గొన్నారు.

టిటిడి సంరక్షణ ట్రస్ట్ సభ్యునిగా సునీల్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

తిరుమల తిరుపతి దేవస్థానం సంరక్షణ ట్రస్ట్ సభ్యునిగా డి.రామ సునీల్‌రెడ్డి నియమితులయ్యారు. రాయచోటికి చెందిన శ్రీ దేవపట్ల హరనాథరెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ రామసునీల్ రెడ్డి టిటిడి గోసంరక్షణ ట్రస్ట్ సభ్యుడిగా నియమితులయ్యారు. గత ఏడాది ఆయన్ను ఇదే పదవిలో నియ మించిన టిటిడి ఆయన సేవలను గుర్తించి మరో ఏడాది పాటు పదవీ కాలాన్ని పొడిగించింది. టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

అనుమతిలేని ఎరువుల దుకాణం సీజ్

రాజంపేట అర్బన్: అనుమతులు లేకుండా ఎరువులు విక్రయిస్తున్న దుకాణాన్ని మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు సీజ్ చేశారు. నందలూరు మండలానికి చెందిన సుధీర్ కుమార్ అనే రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వ్యవసాయ శాఖ డివిజనల్ అధికారి జి.రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి జి.రాజకుమారి రాజంపేట పట్టణంలోని ఇండేన్ గ్యాస్ కార్యాలయం వద్ద సిద్ధార్థ ఆర్గానిక్ అగ్రి ప్రొడక్ట్స్ పేరుతో అనుమతులు లేకుండా ఎరువులు విక్రయిస్తున్న దుకాణాన్ని సోమవారం తనిఖీ చేసి 6(ఏ) నిబంధనలను అనుసరించి మంగళవారం ఎరువులను, దుకాణాన్ని సీజ్ చేయడం జరిగిందని డివిజనల్ వ్యవసాయ అధికారి జి.రమేష్ బాబు తెలియజేశారు. తనిఖీలలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఎరువులతో వ్యవసాయ శాఖ అధికారులు

అభివృద్ధికి సోపానాలు గ్రామ సచివాలయాలు : ఎంపీ

ప్రజాశక్తి-సంబేపల్లె(రాయచోటి)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏర్పాటు చేసిన గ్రామ, వార్డ్ సచివాలయ వ్యవస్థ చారిత్రా త్మకంగా నిలుస్తోందని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంబేపల్లె మండలం అంకిరెడ్డిగారిపల్లెలో నూతనంగా ఒకే ప్రాంగణంలో నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నూతన భవనా లను ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టా త్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలం టీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసానిస్తోందన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలవుచున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. నియోజక వర్గంలో 73 సచివాలయాలుకు గాను 60 సచివాలయాలకు భవన నిర్మాణాలు పూర్తయ్యాయని, 42 రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలు పూర్తయ్యాయని, 60 విలేజ్ హెల్త్ క్లినిక్ లకు గాను 28 భవన నిర్మాణాలు పూర్త య్యాయని తెలిపారు. జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల మన్ననలును పొందాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలను తిప్పుకోకుండా పనులును చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, రాష్ట్ర పోక్స్ అండ్ క్రియేటివిటీ డైరెక్టర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, గాలివీడు ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, సంబేపల్లె మండల వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకట రమణ నాయుడు, డాక్టర్ కిషోర్‌రెడ్డి, తహశీల్దార్ మహేశ్వరి భాయి, ఎంపిడిఒ నరసింహులు, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డి, కౌన్సిలర్ ఆసీఫ్ అలీఖాన్, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, సర్పంచులు గుది అనసూయమ్మ, మోటకట్ల అమరనాథరెడ్డి, రఘునాథరెడ్డి, దండు నాగభూషన్‌రెడ్డి, నూర్ అహమ్మద్, ఎంపిటిసిలు భద్రయ్య, మీసాల ఆంజనేయులు, కాకులపల్లె రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు బట్టా ప్రభాకర్ నాయుడు, అమీర్, రాళ్లపల్లె రవీంద్ర నాయుడు, నాయకులు పెద్దయ్య, అన్నారెడ్డి, గొల్లపల్లె సుబ్బారెడ్డి, వసంత శ్రీనివాసులు రెడ్డి, వంగిమళ్ల వేణుగోపాల్ రెడ్డి, మోటకట్ల ప్రతాప్‌రెడ్డి, శెట్టిపల్లె లక్ష్మీకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి : గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

రాబోయే జూన్ మాసం నుంచి కురిసే వర్షాలకు జిల్లాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులకు సూచిం చారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అకాల వర్షాలపై ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డివిజనల్ అధికారులు, మండ లాధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడిఒలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైరుతి రుతుపవనాల వల్ల జూన్ నుంచి కురిసే వర్షాలకు జిల్లాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికా రులందరూ అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మరమ్మతులకు గురైన కుంటలు, వాగులు, వంకలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల వల్ల అనుకోని విపత్తులు సంభవించినట్లయితే జిల్లా యంత్రాంగం ఆధ్వ ర్యంలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల వల్ల ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని శాఖలు సమ న్వయంతో టీం వర్క్ చేయాలన్నారు. జిల్లాలోని 30 మండ లాలలో ఎక్కడ ఎటువంటి సమస్య తలెత్తిన అధికారులందరూ సమిష్టిగా సమస్యలు ఎదుర్కోవాలన్నారు. భారీ వర్షాల వల్ల ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, జరిగిందని ఏ మండలం నుంచి ఫిర్యాదు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, ఎఒ బాలకృష్ణ, కో-ఆర్డినేషన్ విభాగపు సూపరింటెండెంట్ శ్రావణి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ప్రసన్నకుమార్, హౌసింగ్ పీడీ శివయ్య, డిపిఒ ధనలక్ష్మి పాల్గొన్నారు.

వస్తువుల నాణ్యత పరిశీలించాలి : డిఇఒ

ప్రజాశక్తి-రాయచోటి

జగనన్న విద్యా కానుక ద్వారా మండల స్టాక్ పాయింట్లకు సరఫరా చేస్తున్న ప్రతి వస్తువు కూడా పాఠశాలకు చేరేలోపు నాణ్యత పరిశీలించాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం సూచించారు. మంగళవారం స్థానిక డైట్ కళాశాల లో జిల్లాలోని మండల విద్యా శాఖాధికారులు, నాడు నేడు ఇంజనీర్లు, మండల స్టాక్ పాయింట్ ప్రధానో పాధ్యాయులకు, జగనన్న విద్యా కానుకలో ఇచ్చే వస్తువుల నాణ్యతా ప్రమాణాలను ఎలా పరిశీలించాలన్న విషయమై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ పూర్తీ నాణ్యతా ప్రమాణాలతో కూడిన వస్తువులను విద్యార్థులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం ధృఢ నిశ్చయముతో ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు సరఫరా చేస్తున్న వస్తువులు దేశంలోనే మొదటి సారి క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారిచే పరిశీలింపజేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, మూడు స్థాయిలలో నాణ్యతా ప్రమాణాలు క్షుణ్ణంగా పరిశీలించబడి విద్యా కానుకలోని ప్రతి వస్తువు మండల స్టాక్ పాయింట్‌కు చేరుతోందని పేర్కొన్నారు. మండల స్థాయిలో మరో సారి పునఃపరిశీలించాల్సిన బాధ్యత అందరి మీద ఉన్నారు. క్వాలిటీ కమిటీగా వున్న మండల నాడు నేడు ఇంజనీరు మరియు ఎపిఎమ్‌లు కచ్చితంగా 5 శాతం వస్తువులను తనిఖీ చేయాలన్నారు. అనంతరం జగనన్న విద్యా కానుకలోని వస్తువుల నాణ్యతా ప్రమాణాలు ఎలా కొలవాలో సమగ్ర శిక్షా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మురళీక ృష? వివరించారు. కార్యక్రమములో సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి కరుణాకర్, మండల విద్యా శాఖాధికారులు, ఫీల్డ్ ఇంజనీర్లు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాల ఆదాయం పెరిగేలా చెత్త సేకరణ'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, అధికారులు

గ్రామాల ఆదాయం పెరిగే విధంగా చెత్త సేకరణ జరగాలని కలెక్టర్ గిరీష అన్నారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వచ్ఛభారత్ మిషన్ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 జిల్లా, మండల్ స్థాయి పీర్ కమిటీ సభ్యుల శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 పనులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మన జిల్లాలో ప్రతి గ్రామంలో అమలు చేస్తున్న పనులను ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, సెక్రటరీలు క్షేత్ర స్థాయిలో గ్రామాలలో పరిశీలించాలని కలెక్టర్ తెలి పారు. ప్రతి గ్రామ పంచాయతీ స్వఛ్ఛ సర్వేక్షన్ గ్రామీణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని, గ్రామాలలో చేపట్టే పనులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించడం, చెత్త సేకరణ కేంద్రానికి తరలించడం, వర్మి కంపోస్ట్ తయారీ చేసి అమ్మడం వంటి చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సూచిం చారు. గ్రామ పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో తయారయ్యే నాణ్యమైన వర్మీ కంపోస్టును స్థానిక రైతులు వినియోగించుకునేలా వారిని అవగాహన పరచాలని సూచించారు. జిల్లాలో ఉన్న పంచాయతీలలో తడి, పొడి చెత్త వేరు, వేరుగా సేకరణ, ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజూ చెత్త సేకరణ జరుగుతుందా, సేగ్రిగేషన్ షెడ్ పరిశీలన, గ్రామాలలో స్వఛ్ఛ సర్వేక్షణ్ వంటి వాటిపై అవగాహన కల్పించి, విజయవంతంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు. మండల అభివృద్ధి అధికా రులు బాధ్యతగా తీసుకొని పర్యవేక్షణ చేయా లన్నారు. జగనన్న చెబుదాం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత తీసుకొని సమస్య వస్తే వెంటనే పంచాయతీ కార్యదర్శులు రెస్పాండ్ అయి పరిష్కరించాలన్నారు. చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు అంతర్జాలంలో నమోదు చేయాలన్నారు. వారానికి ఒక ఎస్ డబ్ల్యూ పిసి విజిట్ చేయాలని సూచించారు. ఈనెల పురోగతి కనిపించాలని ఆదేశించారు. వచ్చే నెల 28 కల్లా ఎస్‌డబ్ల్యూపిసి నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో వాటర్ రిసోర్సెస్ పెంచుకోవాలన్నారు. నిర్ధయ యాప్ డౌన్లోడ్ చేసుకొని ప్రతి ఒక్కటి అప్లోడ్ చేయాలన్నారు. లైఫ్ స్టైల్ మారిపోయిందని చిన్నచిన్న అలవాట్లు నేచర్ దగ్గర ఉన్నవన్నీ యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. స్వఛ్ఛ సర్వేక్షన్ ప్రాపర్‌గా డేటా ఎంట్రీ చేయాలన్నారు. తమ గ్రామ పంచాయతీ పరిధిలో పగలు ఎల్ఇడి బల్బులు వెల్లకుండా చర్యలు తీసుకో వాలన్నారు. పర్యావరణ అనుకూల అలవాట్లపై ప్రాముఖ్యత గురించి తెలియజేసి వారిలో స్ఫూర్తి నింపాలని ప్రతిజ్ఞ చేయించిన పర్యావరణ అనుకూల అలవాట్లపై ప్రాముఖ్యత గురించి తెలియజేసి వారిలో స్ఫూర్తి నింపాలని కలెక్టర్ ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, పంచాయతీ కార్యద ర్శులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిపిఒ ధనలక్ష్మి, జడ్పీ డిప్యూటీ సిఇఒ రమణారెడ్డి, రాజం పేట, మదనపల్లి డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు, ఇఒపి ఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రతి బ్యాంకూ లక్ష్యాన్ని అధిగమించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

బ్యాంకులను ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ గిరీష అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో డిసిసి డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు తోడుగా ఉండాలన్నారు. వీధుల్లో చిరు వ్యాపారులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పెట్టుబడి కింద వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. ఇంకా వివిధ పథకాలకు వచ్చే దరఖా స్తులను బ్యాంకులు వీలైనంత త్వరగా పరిష్కరించి, రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో డైరీ యూనిట్లకు మరియు అర్హులందరికీ వ్యవసాయ రుణాలు మంజూరు చేయించాలన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజా, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాలిన మామిడిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం :'మేడా'

ప్రజాశక్తి-సుండుపల్లి

గాలి వర్షం సృష్టించిన బీభత్సానికి నష్టపోయిన ప్రతి రైతన్నను ఆదుకునే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చేతికి వచ్చిన పంటను నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని ఆదుకునేందుకు తాను శాయశక్తులా ప్రయత్నిస్తానని ఆయన హామీనిచ్చారు. పంటనష్టంపై కలెక్టర్‌తో చర్చించానని చర్చించానరాయన సానుకూలంగా స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తానని చెప్పారని అన్నారు. ఉద్యానవన శాఖ అధికారులు పంట నష్టాన్ని సరిగా అంచనా వేయాలని ఏ రైతు నష్టపోకుండా చూడాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట తహశీల్దార్ మహబూబ్ చాంద్, ఎంపిడిఒ రామచంద్ర, సిఐ లింగప్ప, ఉద్యానవన శాఖ అధికారి వనితా బాయ్, మండల ఎంపిపి రాజమ్మ, వైసిపి నాయకులు రామస్వామిరెడ్డి, రహమాన్ ఖాన్, మంత్రి శివారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు, షరీఫ్, సింగల్ విండో మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

చకచకా అంగన్వాడీ భవన నిర్మాణ పనులు

ప్రజాశక్తి-సుండుపల్లె

మండలానికి మంజూరైన అంగన్వాడీ భవన నిర్మాణ పనులు చకచకా జరుగు తున్నాయని ఎంఇఒ వెంకటేశు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలానికి 28 అంగ న్వాడీ భవనాలు మంజూరు అయ్యాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలున్న చోట స్థల యజమానులను సంప్రదించి అదే స్థలంలో భవన నిర్మా ణాలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వి నియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

వెంగమారాజుగారిపల్లెలో సాగుతున్న భవననిర్మాణ పనులు

ఘనంగా 'నల్లారి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కలికిరి

టిడిపి యువ నాయకుడు నల్లారి అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నిజాముద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి నాయకులు కార్యకర్తలు పంచుకొని ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ సర్పంచ్ అంజమ్మ, మాజీ ఎంపిటిసి జనార్ధన్ గౌడ్, ఎస్‌సిసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అగస్తీశ్వర్, నాయకులు శ్రీనివాస్ వర్మ, సనావుల్లా, విజయ్ కుమార్‌రెడ్డి, ముస్తఫా, హజరత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

భోజన పొట్లాలు అందజేస్తున్న హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు

రోగులకు భోజనం వితరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రిలో భోజనం పొట్లాలను పంపిణీ చేశారు. గత కొంతకాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజనం పంపిణీ చేయడం లేదని గ్రహించి ఈనెల 23వ తేదీ మంగళవారం నుంచి పది రోజులు పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు భోజనాలు పంపిణీ చేసేందుకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ ప్రతినిధి పీవీ రమణ తెలియజేశారు. ఇందులో భాగంగా మంగళవారం 30 మంది రోగులకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మామిడి రైతులను తక్షణమే ఆదుకోవాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలో గాలివానకు నష్టపోయినమామిడి రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి అంకన్న పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల తహశీల్దార్ ఉదయశంకర్‌రాజుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంకన్న మాట్లాడుతూ గాలివానకు మండల పరిధిలోని పరిధిలో బి.ఎర్రగుడి, మద్దిరేవుల, కస్తూరిరాజుగారిపల్లె, కుర్నూతల, దిన్నెపాడు, ఇతర గ్రామాలలో తీవ్రమైన గాలివానకు అపార నష్టం వాటిల్లిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకపోయి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వరూప్ తేజ, అనిల్, విజయలక్ష్మి, సుశీల, గౌతమ్ పాల్గొన్నారు.

పాలిసెట్ ఫలితాల్లో సత్తాచాటిన 'విజేత' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రభుత్వం విడుదల చేసిన పాలిసెట్ – 2023 పరీక్షా ఫలితాలలో మదనపల్లె పట్టణంలోని విజేత కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ శంకర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక బెంగళూరు రోడ్డులోని విజేత కోచింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాలిసెట్ ఫలితాలలో 150 మార్కులకుగాను 104 మార్కులు సాధించి 647 ర్యాంకుతో టౌన్ ఫస్ట్ సాధించి చరిత్ర సృష్టించిన టి.రిషిశ్యాంరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా అభినందించారు. తమ కోచింగ్ సెంటర్ నందు పాలిసెట్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులు 95 శాతానికిపైగా ఉత్తీర్ణత సాధించడం గర్వకార ణమన్నారు. గత సంవత్సరం ఎపిఆర్‌జెసి ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని గుర్తుచేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు రావ డానికి సహకరించిన విద్యార్థుల తల్లితండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి శంకర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కె.జనార్ధన్, ప్రతాప్ రెడ్డి, శ్రీనాథ్, రామ్ మోహన్ పాల్గొన్నారు.

విద్యార్థికి తీపి తినిపిస్తున్న కరస్పాండెంట్ శంకర్‌యాదవ్

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి :'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట

వైసిపి అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజల పైన రూ.18 వేల కోట్ల భారం మోతుందని, అయినప్పటికీ నాణ్యమైన విద్యు త్తును అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గించి నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందించాలని టిడిపి నియోజ కవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగలరాయుడు పేర్కొన్నారు. విద్యుత్తు కోతలు, అధిక ధరల పైన మంగళవారం ఎపి ఎస్‌పిడిసిఎల్ డిఇ కార్యాలయం ఎదుట టిడిపి శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బత్యాల మాట్లాడుతూ 2020 వ సంవత్సరంలో 500 యూనిట్లు దాటిన వినియోగదారుడు పైన 90 గతంలో చంద్రబాబు నాయుడు టిడిపి ప్రభు త్వంలో సౌర, పవన, హైడల్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా ప్రజలకు అతి తక్కువ ధరలతో నాణ్యమైన విద్యుత్తును అందించారని గుర్తు చేశారు. కార్య క్రమం లో ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా శ్రీనివాసులు, తెలుగు మహిళ అనసూయమ్మ, బాపనయ్య నాయుడు, గుగ్గిళ్ళ చంద్రమౌళి, చింతల హరీష్, మైనార్టీ నాయకులు అబూబకర్, జడశివ, భువనగిరి పల్లె తిరుపాలు పాల్గొన్నారు. **రామాపురం :** నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు రవికు మార్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణ గౌడ్ విద్యుత్ ఉపకేంద్రం ఎదుట కార్య కర్తలతో కలసి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నరేందర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, సుభాన్‌బాషా, సుబ్బరాయుడు, గణపతి, బిసి సెల్ కార్యదర్శి భవనం వెంకటరామిరెడ్డి, జయరామిరెడ్డి, వై.రాజారెడ్డి, ఎంఎల్ వెంకట రామిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు భూషణ్‌రెడ్డిబాబు, పెంచల్‌రెడ్డి, సహదేవరెడ్డి, రాజారావు, లక్ష్మిరెడ్డి, ఎస్‌సి సెల్ కార్యదర్శి వెంక టరమణ, శ్రీనివాసులు, వెంకటేశు, వెంకటయ్య, గణేష్ పాల్గొన్నారు.

రాజంపేట : బత్యాల ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న టిడిపి నాయకులు

ఈదురుగాలులకు అరటి పంట నేలమట్టం

ఆవేదన చెందుతున్న రైతులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని రెడ్డిపల్లె ఆర్.గొల్లపల్లి, రంగంపల్లె హరిజనవాడ, రాఘవరెడ్డిపల్లి, టి.కమ్మపల్లి తదితర గ్రామాలలో మంగళ వారం వీచిన ఈదురు గాలులతో వందలాది ఎకరాల అరటి రైతులు నష్టపోయారు. ఇప్పటికైనా కరుణించి మమ్ములను వదిలై గాలి దేవుడా అని రైతులు వేడుకుంటున్నారు. గాలివాన, ఈదురుగాలులతో రైతులకు భారీగానే నష్ట పోయారు. ఇలాంటి అకాల వర్షాలు ఈదురుగాలుల వల్లనే రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారని రైతులు తమ గోడు వెళ్ళబో సుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే సాయం అందజేయాలని కోరుతున్నారు. మంగళవారం నాడు మండల పరిధిలో వడగండ్లవానతో పాటు విపరీతమైన ఈదురుగాలులు విచాయి. తదితర గ్రామాలలో అరటి తోట పూర్తిగా నేలమట్టం అయిన పరిస్థితి ఎదుర్కొంది. అరటి రైతులు ఎంతమంది నష్టపోయారో గ్రామస్తులు, రైతులకే అర్థం కావడం లేదు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పడిపోయిన అరటి తోటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపి నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

గాలివానకు నేలకొరిగిన అరటి

ఆవువారిపల్లి ప్రాజెక్టు పనులు అడ్డుకోవడం దురదృష్టకరం : ఎంపీ

ప్రజాశక్తి-పీలేరు

పుంగనూరు నియో జకవర్గం లోని ఆవువారిపల్లి రిజర్వాయర్ పను లను టిడిపి నాయ కులు కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం దుం దృష్టకరమని రాజం పేట ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 5వ సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశానికి ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా, రూ.500 కోట్ల అతి తక్కువ వ్యయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టు పనులు చేపట్టామన్నారు. టిడిపి అనుచరులు 34 మంది ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పర్యావరణ అను మతులు లేవంటూ కోర్టుకు వెళ్లడం దురదృష్టకరమని అన్నారు.ప్రస్తుతమున్న కోర్టు సెలవులు పూర్తయ్యాక ప్రాజెక్ట్ పనులను క్షుణ్ణంగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటామని న్యాయమూర్తులు చెప్పారన్నారు.కలికిరి మండలం పాతేగడ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే సొంతంగా సమీకరించిన రూ.82 లక్షలతో కొనుగోలు చేసిన స్థలంలో 350 మంది బలహీన వర్గాల ప్రజలకు త్వరలో ఇంటి పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు.ఎపిఐఐసి స్థలాల్లో ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఇకనైనా ఆరోపణలు, అడ్డంకులు మాని ప్రజల మేలుకోరాలని సలహా ఇచ్చారు. ఈ సమావేశంలో ఏపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఎంపిపి సతీష్ కుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి ఏటి రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్‌బాషా, జిల్లా పరిషత్ ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎండి షఫీ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి హుమయూన్, దండు జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

పీలేరు పట్టణంలో ఇటీవల దారుణ హత్యకు గురైన షేక్ మహమ్మద్ అలీ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి తెలిపారు. వారు స్థానిక బాలాజీ టాకీస్ వీధిలోని మృతుని ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని పిల్లలను అక్కున చేర్చుకున్నారు. రూ. 2 లక్షలు తక్షణ సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

మార్చురీ గదిని అభివృద్ధి చేయాలి : సిపిఎం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న మార్చురీ గదికి ఎసి ఏర్పాటు చేసి మృతి చెందిన మృతదేహాలకు రక్షణ కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గదిని ఆధునీకరణ చేసి మృతదేహాలను కుళ్లనీకుండా, దుర్వాసన చెందకుండా చేయాలన్నారు. ఫ్రీజర్ బాక్స్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గదిలో విద్యుత్, ఫ్లెక్స్ బాక్స్‌లను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ తగు చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు వెంకటేష్, నాగరాజులు పాల్గొన్నారు.

నటుడు శరత్‌బాబు మృతి తీరని లోటు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రముఖ చలనచిత్ర నటుడు శరత్‌బాబు అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం హైదరాబాదులో మృతి చెందిన సంగతి విధితమే. ఈ విషయం తెలుసుకున్న అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని వెలుగు సంస్థ కార్యదర్శి యం.ఉదయ్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి లోనై తన సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ మోహన్ రెడ్డి మంగళ వారం సంస్థతో శరత్ బాబుకు అనుబంధాన్ని గురించి వివరించారు. 2012 సంవత్సరంలో మొదటిసారిగా వెలుగు సంస్థకు వచ్చారని, అప్పటి నుంచి ఎప్పుడు మదనపల్లికి వచ్చిన తనతో కలిసేవారని గుర్తు చేశారు. సమీపంలోని హార్సిలీ హిల్స్‌లో ఉన్నటువంటి తన భవనం నిర్మాణం కోసం వచ్చినపుడల్లా తామిద్దరం కలిసి అక్కడికి వెళ్ళే వాళ్ళమన్నారు. శరత్‌బబు మృతి పట్ల వెలుగు సిబ్బంది, చిన్నారులు, వృద్ధులు శ్రద్ధాంజలి ఘటించారు.

నూతన తహశీల్దార్‌కి ఆత్మీయ స్వాగతం

ప్రజాశక్తి- బి.కొత్తకోట

నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రఫీక్‌అహ్మద్‌ని మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో డివిఎంసి మెంబరు, బాస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. దుశ్శాలువా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం రఫీక్ అహ్మద్ కి ఉందని, మండలంలోని రెవెన్యూ సమస్యలను ఆయన సులభంగా పరిష్కరిస్తారని చేశారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబరు కెవి.రమణ, బాస్ జిల్లా నాయకులు సింగన్న, సచిన్, బాస్ బి.కొత్తకోట మండల అధ్యక్షులు పలక వెంకటేష్, బాస్ పిటిఎం మండల అధ్యక్షులు కాట్నగల్లు రమణ, బాస్ నియోజకవర్గం నాయకులు సదుం కదిరప్ప, మాధవ, బాస్ మండల నాయకులు వెంకట్, బి.కే.శంకర, యస్.గంగాద్రి, ఆనంద్, మారెప్ప పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ఎంపిసి, బైపిసి, సిఇసి, ఎంఇసి గ్రూపులో ప్రవేశాలకు అర్హత ఉన్న విద్యార్థులు ఆన్లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శీనునాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని,ప్రతి గ్రూపులో 40 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు మే 22వ తేదీ నుంచి జులై 11వ తేదీ వరకు ఏదైనా ఇంటర్నెట్ కేంద్రం నుంచి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సిఎస్ ఇ.ఎపి.జీఒవి.ఇన్/ఎపిఎంఎస్. ఎపి.పిఒవి.ఇన్ అనే వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని తగిన ధృవపత్రాలు పాఠశాలకు సమర్పించాలన్నారు.

కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - బద్వేలు

పట్టణంలోని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మార్కెట్ యార్డ్ వెనుక వీధులలో స్థానిక మహిళలతో కలిసి డివైఎఫ్ఐ, ఐద్వా, మహిళా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లా డుతూ బద్వేల్ మున్సిపాలిటీగా ఏర్పడి దాదాపు 17 ఏళ్లు అవుతున్నా ఇంత వరకు వీధిలో డ్రైనేజ్ కాలువలు, సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయకపోవడం దారు ణమని, వర్షాకాలం వీధులలో నడవాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడు తున్నారని పేర్కొన్నారు. కాలనీ సమస్యలు సంబంధిత మున్సిపాలిటీ కమి షనర్, ప్రజాప్రతినిధులకు అనేక దఫాలుగా తెలియజేసినప్పటికీ వారు పట్టించు కోకపోవడం చాలా దారుణమన్నారు. రాత్రి సమయంలో విధులో నడవాలంటే కంపచెట్లు పెరగడం వలన విష సర్పాలతో భయపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. . కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు గంగనపల్లి నాగార్జున, ఎస్ ప్రవీణ్ కుమార్, జీవీ రమణారెడ్డి, ఎస్కే మస్తాన్ షరీఫ్, సిఐటియు నాయ కులు ఎం.నరసింహ, రాజగోపాల్, ఐద్వా మహిళా సంఘం నాయకులు అనం తమ్మ, బాలమ్మ, మోక్షమ్మ, మస్తాన్ బి, రాజి పాల్గొన్నారు.

టిడిపికి షేక్ హనీఫ్ రాజీనామా

ప్రజాశక్తి-కలికిరి



షేక్ హనీఫ్

టిడిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ హనీఫ్ పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేద వారికి ఆపదలో ఉన్న అభాగ్యులకు సేవ చేయాలన్న సంకల్పంతో మైనార్టీ జెఎసి సేవా సంస్థను స్థాపించి కరోనా వ్యాధి బారిన పడి మృతి చెందిన మృత దేహాలను అంత్యక్రియలు నిర్వహించడానికి, తమ సొంత కుటుంబ సభ్యులే వెనకడుగు వేసిన సందర్భంలో యువకులతో పేద, ధనిక తారతమ్యం లేకుండా ఎవరినీ ఆశించకుండా తన సొంత డబ్బులతో దాదాపు రెండు వందల యాభైకి పైగా మృత దేహాలకు అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. తాను చేసిన సేవా కార్య క్రమాలను గుర్తించిన నారా చంద్రబాబునాయుడు తనను పిలిచి సన్మా నించి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారని తెలిపారు. పార్టీలో తన ఎదుగుదల నచ్చని కొంత మంది నాయకులు తనపై కుట్రలు పన్ని వైసిపితో లాలూచి పడ తప్పుడు కేసులు బనాయించడానికి కారణమయ్యారని ఆవేదన చెందారు. పార్టీలో తనపై జరుగుతున్న కుట్రలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్ళానని వారు కూడా నా మనోవేదనను అర్థం చేసుకోలేదని అన్నారు. పార్టీలో తనకు జరిగిన అన్యా యాన్ని, అవమానాన్ని భరించలేక పార్టీ పదవికి సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.లేఖను టిడిపి పార్టీ జాతీయ కార్యాల యానికి, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడికి పంపినట్లు తెలిపారు.

ఎంపీ, ఎమ్మెల్యే, జడ్‌పి చైర్మన్‌ను సన్మానిస్తున్న రహీమాన్‌ఖాన్

ప్రజా ప్రతినిధులకు సన్మానం

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు విచ్చేసిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలను మండల వైసిపి నాయకులు రహీమాన్‌ఖాన్ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ఎంపీ, ఎమ్మెలే, జడ్‌పి చైర్మన్‌లు సమావేశానికి హజరయ్యారని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను గుర్తించి వారికి బహుమతులు ప్రదానం చేశారని తెలిపారు. మండలంలోని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళామని అన్నారు. మామిడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రాళ్లమడుగులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. సుండుపల్లె నుంచి రాయచోటి డబల్ రోడ్డును చర్యలు తీసుకోవాలని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్ర మంలో మండల అధికారులు ఎంపిపి రాజమ్మ, సర్పంచులు సరోజమ్మ, రాయవరం సర్పంచ్ మహమ్మద్‌షరీఫ్, పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు కలకడ మండల సమావేశం

కలకడ : మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ గంగయ్య పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి శ్రీదేవిరవికుమార్ అధ్యక్షతన పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు మండల స్థాయి అధికారులు తమ తమ నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో నుజ్జయిన లారీ

ప్రజాశక్తి-రామపురం

నుజ్జునుజ్జయిన లారీ

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం ఆదర్శ పాఠశాల సమీ పంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆగి ఉన్న సిమెంట్ లారీని మరో సిమెంట్ లారీ ఢీకొనడంతో సిమెంట్ లారీ బోల్తా పడిందని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎర్రగుంట్ల నుంచి సిమెంట్ లోడుతో దేవపట్లకు వెళుతున్న లారీ రామపురం మండలం ఆదర్శ పాఠశాల సమీపంలోకి రాగానే లారీ నిలిపారని చెప్పారు. ఎర్రగుంట్ల నుంచి బెంగళూరు వెళ్తున్న మరో సిమెంట్ లారీ ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ సంఘటనలో సిమెంట్ లారీ బోల్తా పడి నుజ్జునుజ్జయింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదాల గురించి పరిశీలించారు. ఈ సంఘటనలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సిమెంట్ బస్తాలు చోరీకి చేసినట్టు డ్రైవర్ చంద్రశేఖర పోలీసులకు చెప్పినట్లు తెలిపారు. రెండు లారీల్లో ఉన్న డ్రైవర్ క్లీనర్ లకు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

బి.కొత్తకోట : కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని పిటిఎం మండల పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ మధురామచంద్రుడు కథనం మేరకు వివరాలు.. కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం మండలంలోని తుమ్మల కుంట పంచాయతీ గంగంపల్లి క్రాస్ రోడ్డు దగ్గర కర్ణాటక రాష్ట్రం ఎను గుదల వైపు నుంచి అడ్డదారిలో తుమ్మరకుంట వైపుగా అదే గ్రామానికి చెందిన బాణాల నరసింహులు కుమారుడు బాణాల ఎర్రప్ప (41)అను వ్యక్తి కర్ణాటకకి చెందిన 90 ఎంఎల్.పరిమాణం కలిగిన 45 హైవార్డ్స్ చీర్స్ విస్కీ పాకెట్లను తీసుకొని వస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు.వాటి మొత్తం విలువ రూ.1580 ఉంటుందన్నారు. పోలీసు నిబంధనల మేరకు నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిపై ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

విద్యుదాఘాతంతో సర్పంచ్ మృతి

ప్రజాశక్తి -బి.కొత్తకోట

మృతి చెందిన సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి

విద్యుదాఘాతంతో పిటిఎం మండలం, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ జగదీశ్వర్‌రెడ్డి(58) (బాబురెడ్డి) ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి చిన్నాన్న శెట్టిపల్లి కిట్టన్న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కథనం మేరకు వివరాలు..పిటియం మండలం రంగ సముద్రం గ్రామం కుర్రావాండ్లపల్లిలో కాపుర ముండే శెట్టిపల్లి కిట్టన్న సోద రుడి కుమారుడు అయిన కొండ జగదీశ్వర్ రెడ్డి రంగసముద్రం సర్పంచుగా ఉన్నారు. మంగ ళవారం తన సొంతింటి ముందు ఉన్న నీటి సంపులో నుంచి మిద్దెపైన ఉన్న టాంకుకు నీటిని నింపడం కోసం కింద ఉన్న మోటార్ ఆన్ చేస్తుండగా ప్రమాదవ శాత్తు విద్యుదాఘాతానికి గురై కిందపడి అప స్మారక స్థితిలోకి వెళ్ళిపో యాడని అన్నారు. గమనించిన తన చిన్నాన్న కిట్టన్న, బంధువులు గాయపడ్డ ఇతనిని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కిట్టన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పిటిఎం ఎస్ఐ.మధురామచంద్రుడు తెలిపారు. సర్పంచ్ మృతితో రంగసముద్రం పంచాయతీలో విషాదఛాయలు అలముకున్నాయి.

నాలుగు వాహనాలు ఢీ : పలువురికి గాయాలు

ప్రజాశక్తి-పుల్లంపేట

రోడ్డుపై తలకిందులైన కారు

మండల పరిధి లోని రెడ్డిపల్లి చెరు వుకట్ట వద్ద మంగళవారం తెల్ల వారుజామున నాలుగు వాహనాలు ఢీ కొట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే తెలంగాణకు చెందిన మూడు వాహనాలలో ఒక వాహనం సిద్దిపేట నుంచి, ఒక వాహనం వికారాబాద్ నుంచి మరో వాహనం వనపర్తి నుంచి మూడు వాహనాలలో వారు కూడా తిరుమల కి వెళుతున్న సమయంలో తిరుపతి నుంచి రాజంపేట వైపు వెళుతున్న ఇన్నోవా వాహనం మూడు వాహనాలను ఢీ కొట్టింది. ఈ ఘటనలో 15 మందికి గాయాలైనట్లు తెలిపారు. గాయపడిన క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఎవరికి ప్రాణాపాయం జగరలేదని ఎస్ఐ రఘురాం తెలిపారు.

అదుపుతప్పి లారీ బోల్తా

ములకలచెరువు: లారీ అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటన మంగళవారం మండ లంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం, చీకటిమానిపల్లి నుంచి నర్సరీ ట్రేలతో విజయవాడకు వెళ్తున్న లారీ మండలంలోని బురకాయలకోట గురుకుల పాఠశాల సమీపంలో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగ లేదు. డ్రైవర్, క్లీనర్ ప్రాణాలతో బయపడ్డారు.